ఏఎస్ఐపై ఫోక్సో కేసు నమోదు

– మైనర్ బాలికను అసభ్యంగా నిందించిన ఖాకీ

విశాలాంధ్ర-మేడికొండూరు: ప్రజల ధన, మాన, ప్రాణాలు కాపాడాల్సిన ఓ పోలీసు అధికారి మైనర్ బాలికను చెరవాణిలో అసభ్యంగా నిందించిన సంఘటన మేడికొండూరు మండలం పరిధిలో జరిగింది. వరుసకు సొంత మనవరాలైన మైనర్ బాలికను ఈ పోలీసు అధికారి చరవాణిలో అసభ్యంగా నిందించటంతో ఆ బాలిక తీవ్ర మానసిక వేదన గురై తల్లిదండ్రులకు విషయాన్ని తెలిపింది. దీంతో బాలిక తల్లిదండ్రులు మేడికొండూరు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. మేడికొండూరు పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం బొల్లాపల్లి మండలం బండ్లమోటు పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ఏలూరి శ్రీనివాసరావు సొంత తన అక్క మనవరాలైన మైనర్ బాలికకు ఫోన్ చేసి తనపై అసభ్యంగా నిందలు వేసి బాలికను తీవ్ర మానసిక వేదనకు గురి చేసినట్లు మేడికొండూరు పోలీసులు తెలిపారు. దీనిపై తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు మేడికొండూరు పోలీసులు ఏఎస్ఐ ఏలూరి శ్రీనివాసరావుతో పాటు తన సమీప బంధువైన వేరొక మహిళపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దేశానికి ఇండియా కూటమి అవసరం ఉంది

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొరివి వినయ్ కుమార్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ముందుగా బాబు జగజీవన్ రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కార్యకర్తల సమావేశంలో బూత్ స్థాయిలో కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో చెరుకూరి శ్రీనివాసరావు, వంకదారి శ్రీనివాసరావు, వేములవిజయ్, ముద్దుదిబ్బయ్య, ఏ.కుమార్, డి.చంద్ర నాయక్, ఎస్కే నాగూర్, బాజీ, ఎం.సాంబశివరావు, రామినేని వసంతరావు, బండ్లమూడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : స్థానిక ఎస్సారెస్ రెయిన్‌బో స్కూల్లో ఉచిత కంటి వైద్య శిబిరం జరుగు తుందని స్కూల్ యాజమాన్యం తెలిపింది. పెదనందిపాడు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం ఆదివారం ఉదయం నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరుగుతుందని, మండల, ఆయా ప్రజలు వినియోగించుకోవాలని పాఠశాల యాజమాన్యం కోరింది.

బాబూ జగ్జీవన్ రామ్ జయంతి

విశాలాంధ్ర-తాడేపల్లి : అణగారిన వర్గాల పోరాట యోధుడు బాబు జగ్జీవన్ రామ్ అని సీపీఐ మంగళగిరి నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య అన్నారు. శుక్రవారం బాబు జగజీవన్ రామ్ జయంతి సందర్భంగా సాయి బాబా గుడి వద్ద ఉన్న జగజీవన్ రామ్ విగ్రహానికి సీపీఐ తాడేపల్లి పట్టణ సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య పూలమా లలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాశయ్య మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు సంఘ సంస్కర్త, రాజకీయ వేత్త బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు మానికొండ డాంగే పాల్గొన్నారు.

జగన్ పాలనలో అభివృద్ధి శూన్యం

విశాలాంధ్ర-గుంటూరు : ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా టీడీపీ అధినేత ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరుతుందని తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ అన్నారు. నగర పార్టీ కార్యాలయంలో శుక్రవారం ప్రభాకర్ విలేకర్లతో మాట్లాడారు. జగన్ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని, ఎక్కడా ఎలాంటి అభివృద్ధి జరగ లేదని పేర్కొన్నారు. వైసీపీ చెబుతున్న కల్లిబొల్లి మాటలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. గడిచిన ఐదేళ్లలో సీఎం జగన్ రాష్ట్రంలో ఎలా ంటి అభివృద్ధి పనులు చేపట్టలేదన్నారు. కేవలం బటన్‌లు నొక్కుతు న్నారన్నారు. కొన్ని పథకాలను మాత్రం ఇలా ఇచ్చి, అలా పన్నుల రూపంలో తిరిగి వసూలు చేస్తున్నారని దుయ్యబట్టారు. నాయకులు, కార్య కర్తలు సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలని సూచించారు. ఎన్నికల్లో సైనికుల్లా పనిచేసి కూటమి గెలుపుకు కృషి చేయాలన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన జంగాల

విశాలాంధ్ర-తాడేపల్లి : వేసవిలో ఎండలు భగభగ మండుతున్న నేపథ్యంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి మారుతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు చైర్మన్ జంగాల సాంబశివరావు తెలిపారు. శుక్రవారం తాడేపల్లి నులకపేటలో మారుతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఫౌండేషన్ చైర్మన్ జంగాల సాంబశివరావు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో జంగాల వెంకటేష్, వడ్డేశ్వరపు స్టాలిన్, కాశింబాబు, లీలా కృష్ణ, చాంద్ బాషా, రాయపూడి కిరణ్, కాటబత్తు నిర్మల, సాగర్, నురుజహాన్, ఈశ్వరి, షేక్ మస్తాన్, కాకుమాను కుమార్, ఆదిలక్ష్మి, గోలి శౌరి, దామర్ల దుర్గారావు, ప్రసాద్, సువర్ణ రాజు, కోడూరు నాగరాజు, ప్రేమ్ కుమార్, కె.అశోక్, బాబావలి, షేక్ నాగూర్, అడపా నరేష్ పాల్గొన్నారు.

విశేష సేవలు చేసిన బాబూ జగ్జీవన్‌రామ్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : భారత మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి సందర్భంగా మాజీ మంత్రి శనక్కా యల అరుణ, ప్రముఖ సీనియర్ గైనకాల జిస్ట్ డాక్టర్ ఉమా శంకర్, డాక్టర్ ఎస్.రాజ కుమారిలు స్థానిక గుంటూరు మార్కెట్ సెంటర్‌లో ఉన్న డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వాతంత్రర సమరయోధుడిగా, సంఘ సంస్కర్తగా తన పరిపాలనా దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కూడా పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

గుంటూరు సిటి, కొత్తపేట, డోరు నెం.12-25-9రు కావురస్తులు **Devanaboyina Thomas Naidu** గారి కుమారుడు **Devanaboyina Shouri Raju Naidu (సెల్: 98481 34049)** అను నేను నా పేరిట గల పాస్‌పోర్ట్ నెం. **K8259115** (గడువు ముగిసిన పాస్‌పోర్ట్) ఒరిజినల్‌ను ది.**22-03-2024**న కొత్తపేట, కుర్గర్ హాస్పటల్ నుండి ఓల్డ్ క్లబ్ రోడ్డులోని ఫొటోస్టాట్ సెంటర్‌కు టూవీలర్‌పై జిరాక్సు నిమిత్తం వెళ్లుచుండగా మార్గమధ్యలో ఎక్కడో పోగొట్టుకున్నాను. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

బీజేపీ తొత్తులను ఓడించాలి

విశాలాంధ్ర-మంగళగిరి : దేశాన్ని, రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన మతోన్మాద బీజేపీతో పొత్తు పెట్టుకుని తొత్తులుగా మారిన టీడీపీ, జనసేన, వైసీపీలకు తగిన బుద్ధి చెప్పాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య పిలుపునిచ్చారు. మంగళగిరి నగరంలోని ఇందిరానగర్ శాఖ సీపీఐ కార్యాలయంలో గురువారం రాత్రి శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కోలా సీతారామయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిరంకుశ విధానాలపై గలమెత్తి, మతోన్మాద కార్పొరేట్ అనుకూల ప్రైవేటీకరణ విధానాలను తిప్పికొట్టాలన్నారు. బీజేపీ ప్రభుత్వాన్ని, బీజేపీ ప్రభుత్వ తొత్తులుగా మారిన టీడీపీ, జనసేన, వైసీపీలను రాబోయే ఎన్నికలలో ప్రజలు తమ ఓటుతో తరిమికొట్టాలని తిరుపతయ్య పిలుపునిచ్చారు. బీజేపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన పది సంవత్సరాల నుంచి దేశాన్ని సర్వనాశనం చేసిందని, రాష్ట్రానికి అమరావతి రాజధాని అని చెప్పి పిడికెడు మట్టి ఇచ్చి మోసం చేసిందని మండిపడ్డారు. ఇండియా కూటమికి ఓట్లు వేసి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లకు తిరుపతయ్య విజ్ఞప్తి చేశారు. ఏఐటీయూసీ గుంటూరు జిల్లా సహాయ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేయడానికి టీడీపీ, జనసేన, బీజేపీతో పొత్తు పెట్టుకుని వారికి తొత్తులుగా మారాయని విమర్శించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా లేకుండా చేసి రాజధాని లేకుండా చేసిన నరేంద్ర మోదీతో పొత్తు పెట్టుకుని రాష్ట్రాన్ని పూర్తిగా సర్వనాశనం చేయడానికి కంకణం కట్టుకున్నారని ప్రభాకర్ అన్నారు. ఇండియా కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. శాఖ కార్యదర్శి ఉడత శ్రీనివాసరావు, మిట్టబోలు వెంకటేశ్వర్లు, సాంబశివరావు, దుర్గారావు, పద్మ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన తాడిశెట్టి మురళీ

విశాలాంధ్ర-గుంటూరు : గుంటూరు కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ తాడిశెట్టి మురళీ శుక్రవారం ఉండవల్లిలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి నారా లోకేష్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. తొలుత గుంటూరు నుంచి భారీ సంఖ్యలో ఉండవల్లికి పయనమయ్యారు. గుంటూరు జిల్లాకు చెందిన పలువురు టీడీపీ నేతలు పెమ్మసాని చంద్రశేఖర్, గల్ల మాధవి, మొహమ్మద్ నసీర్, కోవెలమూడి రవీంద్రలు హాజరయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ బీసీలకు పుట్టినిల్లు తెలుగుదేశం పార్టీ అని అన్నారు. వైసీపీకి బీసీలంటే చిన్న చూపు అని, ఓడిపోయే సీట్లు బీసీలకు ఇచ్చి, గెలిచే సీట్లను రెడ్లకు ఇచ్చాడని అన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఇంటికే సంక్షేమ పథకాలను అందిస్తామని అన్నారు. తాడిశెట్టి మురళీ మాట్లాడుతూ గుంటూరు పశ్చిమ నియో జకవర్గ టీడీపీ అభ్యర్థి గల్లా మాధవి, ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్, పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో టీడీపీ తరపున ప్రచారం చేసి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తానని అన్నారు.

'చిన్నారి అక్షర సేద్యం' పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర-మంగళగిరి : ప్రస్తుత విద్యా విధానంలో విద్యార్థులు తాము మాట్లాడే భాషపై పట్టు సాధించలేని పరిస్థితుల్లో ఉన్న మాట వాస్తవం అని మంగళగిరి డాన్ బోస్కో రెక్టార్ ఫాదర్ చిన్నప్ప అన్నారు. ఏపీ రాజధాని అమరావతి ఎర్రబాలెం పరిధిలో గల డాన్ బోస్కో పాఠశాల వ్యవస్థాపకులు ఫాదర్ థామస్ చిన్నప్ప 9వ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం మంగళగిరి డాన్ బోస్కో ఆవరణలో ది ప్రేమ్ నివాస్ అనాథ, వికలాంగుల అసోసియేషన్ నిర్వాహకులు, సభ్యులు గురువారం ఫాదర్ థామస్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదటిగా పాఠశాల ఆవరణలో గల ఫాదర్ థామస్ విగ్రహానికి రెక్టార్ ఫాదర్ చిన్నప్ప, పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయులు ఫాదర్ కేఎస్ జోసెఫ్, పలువురు పూర్వ విద్యార్థులు పూలదండలు వేసి నివాళులర్పించారు. ఫాదర్ థామస్ స్థాని కంగా అనాథ, వికలాంగులు, నిరుపేదల కోసం ఆయన చేసిన ఎంతో విలువైన సేవలను పలువురు పూర్వ విద్యార్థులు, ఫాదర్స్ కొనియాడారు. పాఠశాల పూర్వ విద్యార్థి డాక్టర్ ఈపూరి శేషగిరి విద్యార్థులలో ప్రాథమిక విద్యా నైపుణ్యం మరింత మెరుగుపరుచుకునేలా పిల్లల కోసం రూపొందించిన 'చిన్నారి అక్షర సేద్యం'(వర్క్ బుక్ ఫర్ కిడ్స్) ప్రత్యేక పుస్తకాన్ని డాన్ బోస్కో ఫాదర్స్ ఆవిష్కరించారు. డాక్టర్ శేషగిరిని డాన్ బోస్కో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్కే ఖయ్యుమ్ భాష, డాక్టర్ చెరుకూరి ఇజ్రాయెల్, డాక్టర్ బిరుదు రవిబాబు, డాక్టర్ కొండూరు రవితేజ, పచ్చల నాగరాజు, గుండాల వరప్రసాద్, కోన శ్రీను, అందే సాంబశివరావు, 1993-94 బ్యాచ్ మిత్రులు అభినందిం చారు. ఈ కార్యక్రమంలో రచయిత, సీనియర్ జర్నలిస్ట్ ఈపూరి రాజారత్నం తదితరులు పాల్గొన్నారు.

బీసీ వ్యక్తి హత్యను నిరసిస్తూ పూలే విగ్రహం వద్ద నిరసన

విశాలాంధ్ర-గుంటూరు : కడపలో వైసీపీ భూదాహానికి బలైన బీసీ వ్యక్తి హత్యను నిరసిస్తూ గుంటూరు జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా బీసీ నాయకులు హిందూ కాలేజీ వద్దనున్న జ్యోతిరావు పూలె విగ్రహం వద్ద శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పూలె విగ్రహానికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ జగన్ రెడ్డి అరాచకాలకు వంత పాడేందుకు నిరాకరించారని తోట చంద్రయ్య అనే బీసీని పట్ట పగలు నడిరోడ్డుపై పీక కోసి హత మార్చరని ఆరోపించారు. బీసీల ప్రాణాలు తీస్తున్న జగన్ రెడ్డిని రాష్ట్రం నుంచి తరిమికొడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదాల చిన్న కొండలరావు, గట్టి శ్రీనివాసరావు, గిరి గణేష్, బెళ్ళ వెంకటేశ్వరరావు, తుమ్మేటి మురళి, ఆరాధ్యుల వెంకటరమణ, మొఖరాల రాము, మారం కిషోర్, దేవేళ్ళ మల్లికార్జున్, ఈగ వీరయ్య, జంపని నాగేశ్వరరావు, మేకపోతుల సోమశేఖర్, గాలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పరిపాలనా ధక్షుడు బాబూ జగ్జీవన్‌రామ్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : పారిపాలన ధక్షుడు బాబు జగ్జీవన్‌రామ్ అని భీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ళ ప్రకాష్ పేర్కొన్నారు. శుక్రవారం బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా స్థానిక అరండల్‌పేటలో ఉన్న భీమ్ భారత్ రాష్ట్ర కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో భీమ్ భారత్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు అంకం శ్యామ్, మేళం థామస్, మహిళా నాయకులు కోటేశ్వరమ్మ, శకుంతల తదితరులు పాల్గొన్నారు.

తెదేపా విజయంలో కీలక పాత్ర పోషించాలి

విశాలాంధ్ర-తుళ్లూరు : తుళ్లూరు మండలంలోని తుళ్లూరు గ్రామంలో మండల తెలుగు యువత మూల్పూర్ నరేష్ ఆధ్వర్యంలో శుక్రవారం తెలుగు యువత సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర సహాయ కార్యదర్శి దామినేని శ్రీనివాసరావు, మండల అధ్యక్షులు దనేకుల సుబ్బారావు, తుళ్లూరు పార్టీ అధ్యక్షులు కాటా అప్పారావు, పుట్టి రామచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు కాటా అప్పారావు మాట్లాడుతూ తెలుగు యువత ప్రతి ఒక్కరూ బూత్ కమిటీలతో సమన్వయం అయ్యి తెలుగు దేశం పార్టీ విజయంలో కీలక పాత్ర పోషించాలని ఆయన తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలో తెలుగు యువత అధ్యక్షులు, పాల్గొన్నారు.

అమెరికా ఎన్ఎస్ఎస్ స్పేస్ కాంటెస్ట్‌లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అమెరికా ఎన్ఎస్ఎస్ స్పేస్ కాంటెస్ట్-2024లో శ్రీచైతన్య విద్యార్థులు 10 మంది అర్హత సాధించారని శ్రీచైతన్య బాపట్ల-3 ప్రిన్సిపల్ అరుంధతి నివాస్ పేర్కొన్నారు. 6 ప్రాజెక్టులను పంపగా అందులో ఒకటి గ్రేడ్-8 హానరబుల్ మెన్షన్‌గా ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు డి.జాహ్నవి, జె.చాణుక్య వర్మ, ఎన్.ఓంకార్, కె.భానుబాబు, ఎస్.మోహనరావు, షేక్.అర్ష, ఎస్.గణేష్, ఎ.విశాల్ రెడ్డి, ఎం.రూపాదేవి, కె.సంతోష్ కుమార్‌లను శ్రీచైతన్య కళాశాల ఏజీఎం నూతలపాటి అంజయ్య, ఆర్ఐ అప్పాజీలు అభినందించారు. అభినందించిన వారిలో కో-ఆర్డినేటర్ గోపీచంద్, డీన్ శివ కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

తొలి తెలుగు న్యూస్ రీడర్ శాంతి స్వరూప్ కన్నుమూత

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆంధ్రప్రదేశ్‌లో తొలి తెలుగు న్యూస్ రీడర్‌గా పేరుగాంచిన శాంతి స్వరూప్ గుండెపోటుతోశుక్రవారం మరణించడం పట్ల జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. 1983 నవంబర్ నుంచి 2011 వరకు దూరదర్శన్‌లో పని చేసి న్యూస్ రీడర్‌గా లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు అందుకున్న శాంతి స్వరూప్ తెలుగు ప్రజల అభిమానాన్ని చూరగొన్న మహనీయులని కొనియాడారు. సాహిత్యంపై పట్టున్న శాంతి స్వరూప్ భూపాల్ గ్యాస్ దుర్ఘటనపై రాతి మేఘం అనే నవలను రచించారని, న్యూస్ రీడర్లకు ఆదర్శ ప్రాయునిగా నిలిచిన శాంతి స్వరూప్, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి లక్ష్మణరెడ్డి తెలియజేశారు.

సంస్కరణల వాది బాబు జగ్జీవన్‌రావ్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్కోప్ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ దేవరపల్ల కొండలరావు ఆధ్వర్యంలో సంస్కరణల వాది డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు శుక్రవారం స్థానిక బాలాజీనగర్‌లో ఉన్న సీఈఎఫ్ కమ్యూనిటీ హాలులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ వేడుకలకు మహమ్మద్ ఇంతియాజ్ ముఖ్య అతిథిగా హాజరై బాబు జగ్జీవన్ రామ్‌కు నివాళులర్పించారు. ఇంతియాజ్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రామ్ ఎన్నో ఒడిదుడుకులు, అవమానాలు ఎదుర్కొని గొప్ప నాయకుడిగా ఎదిగారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌యూ నుంచి డాక్టరేట్ పొందిన డాక్టర్ మోహన్‌ను డీకే రావు శాలువాతో ఘనంగా సత్కరించారు.

తెనాలిలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం

విశాలాంధ్ర-తెనాలి : తెనాలి, సుల్తానాబాద్ సచివాలయ పరిధిలోగల వడ్డెరకాలనీలో మలేరియా సిబ్బంది, ఆషాకార్యకర్తలు ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో మలేరియా సిబ్బంది ఇంటింటికి తిరికి నీటి నిల్వల వలన వచ్చే అనర్థాలు, తద్వారా దోమల సంతతి ఏ విధంగా పెరుగుతాయి, దోమల వ్యాప్తికి గల కారణాలు, వాటివలన వచ్చే వ్యాధులను గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్‌గునియా, మెదడువాపు తదితర వ్యాధులు, వాటి యొక్క లక్షణాలను గురించి వివరించి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మలేరియా అధికారులు ఉమాకాంత్, దీపాల శ్రీనివాసరావు, మలేరియా సిబ్బంది, ఆషా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

ఏపీ జీఈఎ గుంటూరు జిల్లా నూతన కార్యవర్గం ఎంపిక

– జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన చాంద్‌బాషా

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీ జీఈఎ)గుంటూరు జిల్లా నూతన కార్యవర్గం ఎంపిక అభినందన సమావేశం స్థానిక యూటీఎఫ్ జిల్లా కార్యాల యం నందు శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ జీఈఎ జిల్లా కార్య దర్శిగా కెవిఎస్ శివారెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా కరిముల్లా షాఖదిరి, జిల్లా సహా అధ్యక్షులుగా మహేష్ బాబు, కోశాధికారిగా పోతురాజు, ఉపాధ్యక్షులుగా హుస్సేన్ ఖాన్, డాక్టర్ హనుమంత రావు, నలుగురు సంయుక్త కార్యదర్శులుగా ఎన్నికైయ్యారు. వీరికి జిల్లాలో పలు తాలూకా యూనిట్ అధ్య క్షులు, కార్యదర్శి, నగరశాఖ అధ్యక్షులు వై.నాగేశ్వరరావు, మహిళా విభాగం కార్యవర్గ సభ్యులు అందరూ అభినందనలు తెలియ జేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాజం నాకేం చేసింది కాదు.. సమాజానికి నేనేం చేశాను అనే సూక్తిని పాటిస్తూ ప్రభుత్వ ఉద్యోగిగా చేరినప్పటి నుంచి అనేక కార్యక్రమాలు ద్వారా ఉద్యోగులకు భరోసా ఇస్తూ నేనున్నా నన్న హామీ ఇస్తూ ఉద్యోగులకు తలలో నాలుకలా ప్రతి పనిలో భాగస్వామిగా ఉంటూ భరోసా కల్పిస్తున్న చాంద్‌బాషా తీసుకున్న పదవికి వన్నె తీసుకుఆవడమే చాంద్‌భాషా ప్రత్యేక విధానం అని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష బాధ్య తలు అప్పగించిన నాటి నుండి నేటి వరకు పదవికి వన్నె తీసుకొచ్చి ఇతరులకు ఆదర్శంగానూ, ఉద్యోగులకు భరోసాగాను ఉంటున్న చాంద్‌బాషాను మరోసారి ఏకగ్రీవంగా జిల్లా అధ్యక్షులుగా ఎన్నిక కావడం తమ అదృష్టమన్నారు. ఉద్యోగ హక్కుల కోసం నిరంతరం శ్రమిస్తున్న గొంతుక చాంద్ బాషాను, వారి కార్యవర్గ సభ్యులకు జిల్లా ఉద్యోగులందరూ అభినం దనలు తెలియజేశారు. ఎన్నికల అధికారిగా జి.నాగసాయి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సహా ఎన్నికల అధికారిగా కిషోర్ కుమార్, ఎన్నికల అబ్జర్వ్‌గా సుగుణ హాజరైయ్యారు.

ప్రజాగళం సభకు బొట్టు పెట్టి పిలుపు

విశాలాంధ్ర-సత్తెనపల్లి: ఎన్నికల ప్రచారం లో భాగంగా శనివారం పట్టణానికి వస్తున్న తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పర్యటనను జయప్రదం చేయాలని కోరుతూ మహి ళలు ఇంటి ఇంటికి వెళ్లి మహిళలకు బొట్టు పెట్టి ఆహ్వానిస్తున్నారు. బాబు సత్తెనపల్లి నియోజకవర్గంలో పర్యటనను విజయవంతం చేదాం మంటూ ప్రచారం చేశారు. సత్తెనపల్లి పట్టణంలో 6వ తేదీన జరగబోయే చంద్రబాబు నాయుడు ప్రజాగళం రోడ్డుషో కార్యక్రమం దిగ్విజయంగా జరగాలని, పట్టణంలోని 11, 12 వార్డులలో ఇంటి ఇంటికి తిరిగి మహిళలు అందరు హాజరు కావాలని బొట్టు పెట్టి ఆహ్వానించారు. టీడీపీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు మండవ శారదదేవి, పార్లిమెంట్ ఉపాధ్యక్షురాలు సంధ్య, ఈదర శాంత కుమారి, బద్దుల శిరీషా, బండారుపల్లి తులసి, నల్లమోతు అవంతి, తక్కెళ్ళపాటి లక్ష్మి, పట్టణ మహిళలు పాల్గొన్నారు.

ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీలు

విశాలాంధ్ర-పెదనందిపాడు : సి విజిల్ యాప్‌కి వచ్చిన ఫిర్యాదు మేరకు కాకుమాను, పెదనందిపాడు ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి అశోక్ కుమార్ శుక్రవారం స్థానిక ఎస్ఐ టి.రాజ్ కుమార్‌తో కలిసి పెదనందిపాడు ఎస్సీ కాలనీ, ఆర్టీసీ బస్టాండ్‌లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనిఖీలలో ఏమి దొరకలేదని తెలిపారు. సి విజిల్ యాప్‌కి వచ్చిన ఫిర్యాదు ఫేక్ అని ఇదే సమాచారంపై అధికారులకు పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

విజయ రామ రాజు వర్ధంతి, బాబూ జగ్జీవన్ రామ్ జయంతి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అడుగుజాడలు నేటి యువతకు ఎంతో ఆదర్శప్రాయం అని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. జగ్జీవన్ రామ్ 116వ జయంతిని పురస్కరించుకుని స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ రాజకుమారి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సంయుక్త కలెక్టర్ రాజ కుమారి మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో డిఆర్వో పెద్ది రోజా, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు మధు సూదన్‌రావు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.



గుంటూరు : ఎస్టీయూ ఉపాధ్యాయ వాణీ ప్రధాన సంపాదకులు వీణా విజయ రామ రాజు 24వ వర్ధంతి, భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా ఎస్టీయూ జిల్లా ఉపాధ్య క్షులు వై.శ్యాంబాబు ఆధ్వర్యంలో శుక్రవారం గుంటూరు ఎస్టీయూ భవన్‌లో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఏఐఎస్ టీఎఫ్ జాతీయ ఆర్థిక కార్యదర్శి, ఎస్టీయూ రాష్ట్ర మాజీ అధ్యక్షులు సీహెచ్ జోసెఫ్ సుధీర్ బాబు మాట్లాడుతూ ఎస్టీయూ ఉపాధ్యాయ వాణి ప్రధాన సంపాదకులు వీణా విజయ రామ రాజు శాసన మండలి సభ్యులుగా అనేకరకాల ఉపాధ్యాయుల సమస్యలపై మండలిలో లేవనెత్తి వాటి పరిష్కారం కోసం కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా గౌరవాధ్యక్షులు ఏవీ ప్రసాద్ బాబు, రాష్ట్ర కౌన్సిలర్స్ ఎస్కే బాజి, డీఏ జోసెఫ్, ఎంపీ సుబ్బారావు, జిల్లా మైనారిటీ కన్వీనర్ సలార్ బేగ్, జిల్లా నాయకులు పి.శ్రీనివాసరావు, వైవీ ప్రసాద్, మండల నాయకులు మొగిలి శ్రీనివాస్, రాజేష్, డేవిడ్ రాజు, పి.దిబ్బయ్య, బి.ప్రసాద్, సీహెచ్ శ్రీనివాస్, పాల్గొన్నారు.

మార్కెట్‌లో: మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా మార్కెట్, పట్టాభిపురంలోని ఆయన విగ్రహాలకు గుంటూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, ప్రత్తిపాడు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ బూర్ల రామాంజనేయులు, మైనార్టీ సెల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మ్యానీ తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు.

పట్టాభిపురంలో: గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, పేద, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం బాబు జగ్జీవన్ రామ్.. తన జీవితాన్ని అంకితం చేశారని గుంటూరు పశ్చిమ టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి గళ్ళా మాధవి అన్నారు. శుక్రవారం జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా 35వ డివిజన్ పట్టాభిపురం మెయిన్ రోడ్డులోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్‌తో కలసి గళ్ళా మాధవి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ యాకోబు, మార్క్, మ్యాని, ఈరెంటి వరప్రసాద్, నవమి తదితరులు పాల్గొన్నారు.

మాధవి కార్యాలయంలో: గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఉమ్మడి టీడీపీ అభ్యర్థి గళ్ళా మాధవి కార్యాలయంలో భారత దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమం జరిగింది. జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి టీడీపీ నేతలు నివాళులర్పించారు.

డీఈఓ కార్యాలయంలో: బాబు జగజ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని జిల్లా విద్యాశాఖ అధికారి పి.శైలజ జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప విద్యా శాఖ అధికారి బలిరామ్, నరేశ్ గైడ్స్ కెప్టెన్ కామాక్షి తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరిలో: మంగళగిరి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ ప్రెసిడెంట్ కంతేటి జీవన్ సాగర్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకులు షేక్ సలీం, ఓబీసీ జిల్లా చైర్మన్ కుర్ర పున్నారావు, జిల్లా కాపు సాధికారకా చైర్మన్ రేమినిశెట్టి హనుమంతరావు పాల్గొన్నారు.

కొత్త బస్టాండ్ వద్ద: స్వాతంత్ర సమరయోధులు, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా శుక్రవారం మంగళగిరి నగరంలోని కొత్త బస్టాండ్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి, పట్టణ, రూరల్ ప్రాంతాలలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాలలో వైసీపీ, టీడీపీ, బహుజన సమైక్యవాదులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో : స్థానిక చుట్టుగుంట బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన కార్యాలయంలో స్వాతంత్ర సమరయోధులు, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్‌రావు, రాష్ట్ర యువజన అధ్యక్షులు కుమ్మర క్రాంతి కుమార్ నివాళులర్పించారు. అన్నవరపు నాగమల్లేశ్వర రావు, మల్లె ఈశ్వర్ రావు, కొల్లూరి హనుమంత రావు, ద్వారకా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కన్న స్కూల్‌లో : స్థానిక రైలుపేటలోని కన్న ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.మహనీయుల జీవితాల నుంచి విద్యార్థులు స్ఫూర్తిని పొందాలని కోరారు.

మంగళగిరి : కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా దేశంలో హరిత విప్లవానికి సారథ్యం వహించిన ఘనత బాబూ జగ్జీవన్ రామ్‌దేనని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, వైసీపీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి విడదల రజిని అన్నారు. గుంటూరు చంద్రమౌళి నగర్‌లోని వైసీపీ కార్యాలయంలో శుక్రవారం మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో శాసనమండలి విప్, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, పొన్నూరు ఎమ్మెల్యే, గుంటూరు ఎంపీ అభ్యర్థి కిలారి రోశయ్య, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే మద్దాళి గిరి, డిప్యూటీ మేయర్ డైమండ్ బాబు, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, ఇన్‌చార్జిలు, ఆయా డివిజన్ల పార్టీ అధ్యక్షులు, వైసీపీ అనుబంధ విభాగాల నాయకులు, పలు ప్రభుత్వ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. తొలుత పట్టాభిపురంలోని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి మంత్రి విడదల రజిని పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఏఎన్‌యూలో: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫిజికల్ ఎడ్యుకేషన్ హెచ్ఓడీ ప్రొఫెసర్ జాన్సన్ హాజరై బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి రాజేష్, నేహేమియ, రఘు రామ్ పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో: బాబూ జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలను మంగళగిరి పట్టణ, రూరల్ మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. బస్టాండ్ దగ్గర ఉన్న బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి టీడీపీ, జనసేన, ఎమ్మార్పీఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గుంటూరు పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు వేమూరి మైనర్ బాబు, జనసేన రాష్ట్ర కార్యదర్శి బేతపూడి విజయశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

పొన్నూరులో: బాబు జగ్జీవన్ రామ్ కమిటీ బీజేఆర్ యూత్ పరిరక్షణ కమిటీ నిడుబ్రోలు పొన్నూరు ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో తాడికొండ రత్నరాజు, చిల్కా విజయ్, నాగిపోగ కోటి, తదితరులు పాల్గొన్నారు.



తెనాలి: భారత మాజీ ఉపప్రధాని, సీనియర్ పార్లమెంటరి యన్ స్వర్గీయ బాబు జగజ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను శుక్రవారం తెనాలిలో మా-ఏపీ వ్యవస్థాప కుడు దిలీప్‌రాజా వినూ త్నంగా నిర్వహించారు. తెనాలిలో రైల్వేస్టేషన్, బస్టాండ్, ఓవర్‌బ్రిడ్జి పై వున్న భిక్షగాళ్ళకు, యాచకులకు ఒక్కొక్కరికి రూ.116/-లు చొప్పున అందజేశామని చెప్పారు. కార్యక్రమంలో మిలటరి ప్రసాద్, వెంకీరావణ్ తదితరులు పాల్గొన్నారు.

తాడికొండలో: దివంగత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి శుక్రవారం తాడికొండ ఎస్సీ కాలనీలో ఘనంగా జరిగింది. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సర్పంచ్ తోకల సరోజిని, ధూళిపాళ్ల నాగేశ్వరరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

బాబు జగ్జీవన్ రామ్‌కు నివాళులర్పించిన కన్నా

విశాలాంధ్ర-సత్తెనపల్లి : బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మాజీ మంత్రి, సత్తెన పల్లి నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. సత్తెనపల్లి పట్టణం రఘురామ్ నగర్ ప్రజా వేదిక వద్ద కన్నా మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరగ కృషిచేసిన సంఘసంస్కర్త, స్వాతంత్ర సమరయోధులు భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న రాష్ట్ర, జిల్లా నియోజకవర్గ, పట్టణ, మండల నాయకులు, దళిత, మైనారిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

8న సాగర్ కుడికాలువకు తాగు నీరు విడుదల



విశాలాంధ్ర-నరసరావుపేట: వేసవిలో ప్రజల తాగునీటి అవసరాల నిమిత్తం నాగార్జున సాగర్ కుడి కాలువకు ఈనెల 8వ తేదీన నీరు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్ కుమార్ ఉత్తర్వుల మేరకు కుడి కాలువ ద్వారా 5500 క్యూసెక్కుల నీరు ఈనెల 8వ తేదీ నుండి 18వ తేదీవరకు విడుదల చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కుడికాలువ పరిధిలోని గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాల పరిధిలోని అధికారులు అందరూ తమ పరిధిలో 461 సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులకు తాగునీరు నింపుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ మేరకు నీటి పారుదల శాఖాధికారులకు చర్యలు చేపట్టనున్నారు.

వాకింగ్ ట్రాక్‌ను అభివృద్ధి చేస్తా... యరపతినేని

విశాలాంధ్ర-పిడుగురాళ్ల: పట్టణంలోని చెరువుకట్ట వాకింగ్ ట్రాక్ పై కూటమి ఉమ్మడి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు శుక్రవారం ఉదయం వాకర్స్‌తో ముచ్చటించారు. వృద్ధులు, యువకులు, మహిళలు, పిల్లలు ఉదయాన్నే నడవటానికి ఉపయోగపడటం ఎంతో ఆనందక రంగా ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే పార్కును ఏర్పాటు చేయటం అదేవిధంగా చెరువులో నీటిని నింపటం జరుగుతుంద న్నారు. మాచవరం, దాచేపల్లి, గురజాలలో ఏర్పాటు చేసినటువంటి వాకింగ్ ట్రాక్లను కూడా ప్రజల అభిష్టానుసారం అభివృద్ధి చేస్తామన్నారు.

జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన బిందు మాధవ్

విశాలాంధ్ర-నరసరావుపేట: ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా ఎస్పీగా గరికపాటి బిందు మాధవ్ గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలలో ఎలక్షన్ కమిషన్ వారి గైడ్ లైన్స్ ప్రకారం జిల్లాలో ఎలాంటి శాంతి భద్రతల సమస్యలు ఉత్పన్నం కాకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేటట్లు చేయడమే తన ప్రథమ కర్తవ్యమన్నారు. తదనంతరం ప్రమోషన్ పొంది గ్రేహౌండ్స్ నందు ఎస్పీగా విధులు నిర్వహిస్తూ బదిలీపై తిరిగి పల్నాడు జిల్లా ఎస్పీగా వచ్చారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని అధికారులు, సిబ్బంది ఎస్పీకి స్వాగతం పలికారు.

ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు అపహాస్యం

విశాలాంధ్ర-నరసరావుపేట: వ్యవస్థలకు వ్యతిరేకంగా వార్తలు రాయటం చాలా దారుణమని, ఎలక్షన్ కమిషన్ ఉత్తర్యులను కూడా మీడియా వక్రీకరించి వార్తలు రాస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. పట్టణం లోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల కమీషన్ పలువురు ఎస్పీ లను బదిలీ చేయడం పై తప్పుడు కథనాలు ప్రచురించి, ప్రభుత్వంపై బురదచల్లుతున్నారని అన్నారు. పురందేశ్వరి చెప్తేనే అధికారులను మార్పు చేశారు అని టీడీపీ వాళ్ళు చెప్పటం దారుణం అన్నారు. వాలంటీర్ వ్యవస్థ వల్ల ప్రజా పథకాలు అందరికీ అందుబాటులోకి వచ్చాయని, వాలంటీర్ వ్యవస్థ ఒక్క రోజు లేకపోతే పరిస్థితి ఇలా ఉంది అంటే రానున్న ఎన్నికల్లో వైసిపి ఓడిపోతే పరిస్థితి ఎలా ఉండబోతుందో అర్థం చేసుకోవాలన్నారు.

రాజసూయ యాగంలో పాల్గొన్న శాసనసభ్యులు బొల్లా

విశాలాంధ్ర-వినుకొండ : రాష్ట్రంలో మళ్లీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రావాలని, ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి పి.అనిల్ కుమార్ యాదవ్ ఆకాంక్షించారు. వినుకొండ పట్టణంలోని శ్రీ సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో శుక్రవారం నిర్వహించిన రాజసూయ యాగంలో వారు పాల్గొన్నారు. వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మ నాయుడుతో పాటు ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్, రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి పాల్గొన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రజలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. రాజకీయాల్లో పదవులు అంటే ప్రజలకు సేవ చేసేందుకు మాత్రమేనని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలను ఆదరించి మేలు చేసే మంచి కి ప్రభుత్వానికి నాయకులకు ప్రజలు మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. రాజసూయ యాగంలో భక్తులు పాల్గొన్నారు.

ఓటుతో వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

విశాలాంధ్ర-శావల్యాపురం: గత ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను వైసీపీ ప్రభుత్వం తీవ్రంగా మోసం చేసిందని, రానున్న ఎన్నికలలో ప్రజలు ఓటుతో వైసీపీ ప్రబుత్వానికి బుద్ధి చెప్పాలని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తనయుడు గోనుగుంట్ల హరీష్ బాబు అన్నారు. శంఖారావం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలం లోని చినకంచర్ల గ్రామంలో హరీష్ బాబు ఇంటింటికీ తిరిగి చంద్రబాబు ప్రకటించిన ఉమ్మడి మ్యానిఫేస్టోలోని ఆరు పథకాలను ప్రజలకు వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. టీడీపీ మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై వాహనాల తనిఖీ

విశాలాంధ్ర-శావల్యాపురం: సార్వత్రిక ఎన్నికల నెపద్యంలో కర్నూలు గుంటూరు జాతీయ రహదారి మార్గం మండలంలోని పొట్లూరు రైల్వే అండర్ పాస్ వద్ద శుక్రవారం వినుకొండ రూరల్ సీఐ ఉప్పుటూరి సుధాకర రావు ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలను నిర్వహించారు. ఈసందర్భంగా విజయవాడ, గుంటూరు నుంచి వినుకొండ వైపు వస్తున్న కార్లు, లారీలు, ఆటోలు, ద్విచక్ర వాహనాలను నిశితంగా తనిఖీచేశారు. ఈ తనిఖీలలో ఎస్ఐ చల్లా సురేష్, కానిస్టేబుల్ పాల్గొన్నారు.

పట్టణంలో అంబటి సతీమణి ప్రచారం

విశాలాంధ్ర-సత్తెనపల్లి: మంత్రి, వైసీపీ అభ్యర్థి అంబటి రాంబాబు సతీమణి విజయలక్ష్మి విస్తృత ప్రచారం నిర్వహించారు. శుక్రవారం పట్టణంలో 30, 3 వార్డులలో ఇంటింటికి ప్రచారం చేశారు. రానున్న ఎన్నికలలో వైఎస్సార్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. అంబటి రాంబాబు, అనిల్ కుమార్ యాదవ్ లను గెలిపించాలని కరపత్రాలను ఓటర్లకు అందచేశారు. మునిసిపల్ చైర్మన్ చల్లాంచర్ల లక్ష్మీ తులసి, గీత హాసంతి, సహారా మౌలాలి, మున్సిపల్ వైస్ చైర్మన్ కోటేశ్వరావు నాయక్, 30 వార్డు ఇంచార్జి ఉల్లంగుల జయలక్ష్మి, ప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి

విశాలాంధ్ర - వినుకొండ : స్థానిక శివయ్య భవన్ సీపీఐ ఆఫీస్ నందు ఘనంగా లిబాబు జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ పార్టీ నియోజక వర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ "బాబు జగ్జీవన రావు ఒకవైపు దేశ స్వతంత్రం కోసం పోరాడుతానే మరో వైపు సామాజిక సమానత్వం కోసం అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరుగని సమరం సాగించిన రాజకీయ సామాజిక విప్లవ యోధుడు బాబు జగ్జీవన్‌రామ్‌ని జాతిజనులను విద్యావంతులుగా, ఆత్మాభిమానులుగా చేయాలన్నదే ఆయన లక్ష్యమని విద్యార్థి దశలోనే గాంధీజీ అహింస మార్గానికి ఆకర్షితుడై 1930లో సత్యాగ్రహ ఉద్యమాల్లో పాల్గొన్నారు. కేవలం 27 ఏళ్ల వయసులోనే శాసనమండలి సభ్యునిగా ఎన్నికయ్యారు 57 ఏళ్లపాటు పార్లమెంటును ఏలిన మహా అనుభవశాలి ఆయన వ్యవసాయ, రక్షణ, ఆరోగ్య, రైల్వే శాఖ మంత్రిగా ఉప ప్రధానిగా ఆయన సేవలు అందిం చారన్నారు. జగ్జీవన్‌రామ్ తాను చేపట్టిన ప్రతి బాధ్యత లోనూ తనదైన ముద్ర వేసిన కార్యదక్షుడు బ్రిటిష్ రైల్వే వ్యవస్థను ప్రక్షాళన చేసి భారతీయ ముద్రవేశాడు. 1967 నుండి 1970 వరకు ఆహార వ్యవసాయ శాఖ మంత్రిగా హరిత మండ లాలను అభివృద్ధి చేసి మొదటి సారి భారత దేశం ఆహార స్వయం ప్రతిపత్తి సాధించే విధంగా చేసి దేశాన్ని కరువు భారీ నుంచి కాపాడారు. 1970 నుండి 1974 వరకు రక్షణ శాఖ మంత్రిగా పాకిస్తాన్ నుంచి బంగ్లాదేశ్‌ను విముక్తి చేసి పాకిస్తాన్ సేనలు బే షరతుగా లొంగిపోయేలా చేశారు. బాబు జగ్జీవన్‌రామ్‌లో ఉన్న తన వారికి చేయాలనే ఆరాటం పోరాటం ఇప్పుడు ఉన్న దళిత ఎంపీ ఎమ్మెల్యేలు అలవ ర్చుకోవాలి దళితుల హక్కులను రాజ్యాం గంలోఅంబేద్కర్ పొందుపరిచే వాటిని చట్టం రూపంలో అమలు చేయటా నికి బాబు జగ్జీవన్‌రామ్ చేసిన కృషి ఎప్పటికీ మర్చిపోలేని దని అవమానాలు ఆటంకాలను విజయా లుగా మలుచు కున్న నిజమైన దేశ నాయకుడు బాబు జగ్జీవనరావుని బూదాల శ్రీనివాసరావు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఉలవలపూడి రాము, పిన్న బోయిన వెంకటేశ్వర్లు, అప్పరాజు పవన్, ఎస్.కె.మస్తాన్, సుబేదార్, యూనుస్, కొప్పరపు మల్లికార్జున, ధారా సాంబయ్య, నల్లబోతుల శీను, కోటేశ్వరరావు, రాయ బారం వందనం, పొట్లూరి వెంకటేశ్వర్లు, దావీదు, అంజి, తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట : చిలకలూరిపేట మున్సిపాలిటీ పరిధిలో ఔట్‌సోర్సింగ్ విభాగం లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల జీతాలను వెంటనే చెల్లించాలని సీపీఐ ఏరియా ఇన్‌ఛార్జ్ కార్యదర్శి నాగబైరు రామ సుబ్బాయమ్మ, ఏఐటీయూసీ ఏరియా అధ్యక్షుడు పేలూరి రామారావు డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఐ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ గత మూడు నెలల నుంచి జీతాలు నిలిపి వేయడం దారుణమని, ఇదే విషయంపై పలుమార్లు మున్సిపల్ కమిషనర్‌ను కలసి విన్న వించినా జీతాలు చెల్లించకపోవడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. పెరిగిన నిత్యావసర ధరలతో చాలిచాలనీ జీతాలతో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్న కార్మికుల జీతాలు మూడు నెలల నుంచి చెల్లించకపోవడం బాధాకరమ న్నారు. గురువారం సాయంత్రానికే జీతాలు వస్తాయని కమిషనర్ ఇచ్చిన హామీ నెరవేరలేదని తెలిపారు. మూడు నెలలుగా జీతాలు లేకపోవడంతో వడ్డీవ్యాపారుల నుంచి ఇబ్బందులుపడుతున్నారని, మరోవైపు డ్వాక్రా పొందిన రుణాలకు కిస్తీలు కూడా చెల్లించక ఒత్తిడికి లోనవుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గతం నుంచి తాము ఎన్నో పోరాటాలు చేశామని, పనిముట్లు లేక ఇబ్బందులు పడుతున్నారని కనీసం మరమత్తుకు గురైన పుష్‌కాట్ల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని పలుమార్లు కోరినా ఫలితం లేదన్నారు. వెంటనే ప్రభుత్వం చొరవ తీసు కుని పారిశుద్ధ్య కార్మికుల జీతాలు చెల్లించాలని, వారి డిమాండ్లను పరిష్కరిం చాలని కోరారు. లేనిపక్షంలో శాంతియుత ఆందోళనకు సిద్ధమౌతాయని హెచ్చరించారు.

జగన్ మోహన్ రెడ్డి బస్ యాత్రను జయప్రదం చెయ్యండి

విశాలాంధ్ర-వినుకొండ : ఈనెల 8వ తేదీన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బస్సు యాత్ర పల్నాడు జిల్లాలో ప్రవేశిస్తుందని, ముందుగా వినుకొండ నుండి ప్రారంభమై పిడుగురాళ్లలో బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని, పార్టీ శ్రేణులు, ఎమ్మెల్యేలు నాయకులు, కార్య కర్తలు, పెద్ద ఎత్తున హాజరై బస్సు యాత్రకు స్వాగతం పలకాలని రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి తెలిపారు. శుక్ర వారం ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కార్యాలయంలో నరసరావుపేట పార్లమెంటు అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్, వినుకొండ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లా బ్రహ్మనాయుడుతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా అయోధ్య మాట్లాడుతూ గత ఐదేళ్లుగా వినుకొండ అభివృద్ధిపై ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ పెట్టారని ఎమ్మెల్యే బ్రహ్మ నాయుడు అడిగిందే తడవుగా అనుమతులు ఇచ్చారన్నారు. నాడు జగన్మోహన్ రెడ్డి మేనిఫెస్టోలో వివరించిన అంశాల్లో 99 శాతం అమలు జరిగాయన్నారు. అన్ని సభల్లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఆదరిస్తున్నారన్నారు. పార్లమెంటు అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మేమంతా సిద్ధం బస్సు యాత్రకు మంచి స్పందన వస్తున్నదన్నారు. అయితే కొన్ని మీడియాలు ముఖ్యమంత్రి సభలకు ప్రజలు రావడంలేదని అబద్ధపు ప్రచారాలు చేస్తున్నాయని ఆయన విమర్శించారు. వైసీపీ క్యాడర్‌లో మంచి స్పందన కనిపిస్తున్న దని కాగా వినుకొండ ఎమ్మెల్యే బ్రహ్మ నాయుడు ఐదు ఏళ్లుగా చేసిన అభివృద్ధిపై కొందరు వైసీపీ నుండి టీడీపీలో చేరి ఎన్నో రకాలుగా విమర్శిస్తున్నప్పటికీ ప్రజలు వైసీపీకే పట్టం కట్టనున్నారన్నారు. ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు సమాధానం చెబుతూ పట్టణంలో త్రాగునీటి సమస్య ఎక్కడ లేదని, సాగర్ నీరు విడుదల చేస్తారని, ఎటువంటి త్రాగునీటి ఎద్దడి రాకుండా తగు చర్యలు తీసుకుంటామని, గత ప్రభుత్వం నాలుగు రోజులకు ఒక మారు కుళాయిల ద్వారా సరఫరా చేశారు కదా, అని ఆయన ఎదురు ప్రశ్నించారు. సమావేశంలో ఎంపీపీ పగడాల వెంకటరామి రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ దస్తగిరి షకీలా, వైసీపీ నాయకురాలు సామ్రాజ్యం పాల్గొన్నారు.

ఎస్టీయూ ఆధ్వర్యంలో బాబు జగజ్జీవన్ రామ్ జయంతి

విశాలాంధ్ర-చిలకలూరిపేట : ఎస్టీయూ ఉపాధ్యాయ వాణీ ప్రధాన సంపాదకులు వీణా విజయరామరాజు 24వ వర్ధంతి, భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మునిసిపల్ ప్రాథమిక పాఠశాలలో వారి చిత్రపటాలకు నివాళులర్పించారు. ఎస్టీయూ చిలకలూరిపేట ప్రాంతీయ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కె.కోటేశ్వరరావు మాట్లాడుతూ ఎస్టీయూ ఉపాధ్యాయ వాణి ప్రధాన సంపాదకులు వీణా విజయరామరాజు శాసన మండలి సభ్యులుగా అనేక ఉపాధ్యాయుల సమస్యలు మండలిలో లేవనెత్తి వాటి పరిష్కారం కోసం కృషి చేశారని అన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమం కోసం అనేక ఉద్యమాలు పోరాటాలు చేసిన మహోన్నత వ్యక్తి విజయ రామరాజు అని అన్నారు. ఎస్టీయూ రాష్ట్ర పూర్వ కార్యదర్శి పోటు శ్రీనివాస రావు, పల్నాడు జిల్లా కార్యదర్శి వినుకొండ అక్కయ్య, పట్టణ అధ్యక్షులు మేకల కోటేశ్వర రావు, కార్యదర్శి వడ్లన జయప్రకాష్, మహిళా కన్వీనర్ టి.కుమారి పాల్గొన్నారు.

దుర్గిలో: దుర్గి గ్రామంలోని ఏఈఎల్‌సీ చర్చి ఆవరణంలో పల్నాడు జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరు రమేష్ మాదిగ ఆధ్వర్యంలో బాబు జగజ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా బాబు జగజ్జీవరామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దుర్గి గ్రామ సర్పంచ్ రాయపాటి మాణిక్యరావు, ఇంజమురు శ్యామ్, కందుకూరి అభిషేక్, కందుకూరి ఆశాదీపు, కుంటి ప్రవీణ్, ఎండూరి నాగరాజు, ఇమాన్యులు, ప్రకాష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వైకాపా నేతలతో బాబు జగ్జీవన్‌రామ్ జీవితచరిత్ర చదివించాలి : జీవీ

విశాలాంధ్ర-వినుకొండ: ముఖ్యమంత్రి జగన్ రెడ్డి, వైకాపా నాయకులందరితో బాబూ జగ్జీవన్‌రామ్ జీవితచరిత్రను ఒక్క సారైనా చదివించాలని తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు అన్నారు. అధికారమదం తలకెక్కి దళిత, బహుజనవర్గాల బాధలు కనీసం పట్టని వారికి బాబుజీ జీవిత చరిత్రతోనైనా కళ్లు తెరుచుకోవాలనే ఈ విజ్ఞప్తి చేస్తున్నానన్నారు జీవీ. దేశానికి స్వాతంత్రంతో పాటే సామాజిక సమానత్వ అవసరాన్ని చాటిచెప్పిన మహనీయుడు బాబూ జగ్జీవన్ రామ్ స్ఫూర్తి నేటికీ అనుసరణీయమన్నారాయన. శుక్ర వారం బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావుతో కలసి ఆయనకు ఘన నివాళులర్పించారు జీవీ ఆంజనే యులు వినుకొండ నరసరావుపేట రోడ్‌లోని మున్సిపల్ కార్యాలయం వద్ద బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అక్కడితో అయినా వైకాపా వారి నుంచి రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలపై దాడులు ఆగుతాయేమోనని ఆశా భావం వ్యక్తం చేశారు మక్కెన మల్లికార్జునరావు. నియోజకవర్గ టీడీపీ పరిశీలకుడు మానుకొండ శివప్రసాదరావు, నియోజకవర్గ జనసేన సమన్వయకర్త నాగశ్రీను రాయల్, పాల్గొన్నారు.

చంద్రబాబు సీఎం అయితే రాష్ట్రానికి భవిష్యత్తు : బ్రహ్మారెడ్డి

విశాలాంధ్ర-విజయపురిసౌత్: చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రానికి భవిష్యత్ ఉంటుందని మాచర్ల నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. శుక్రవారం చెంచుకాలనీ, బెల్లం కొండ వారి పాలెం, నాగులవరం గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి పరుగులు పెట్టాలంటే టీడీపీకి ఓటు వేయా లన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో అన్ని వర్గాలు ఇబ్బందులు పడ్డారన్నారు. యువతకు ఉపాధి లేక పక్క రాష్ట్రాలకు తరలిపోతున్నారన్నారు. మండల అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్, మాజీ వైస్ ఎంపిపి గన్నెబోయిన వెంకటేశ్వర్లు, లింగరాజు, శ్రీరామూర్తి, గోవిందు, గన్నెబోయిన వెంకటేశ్వర్లు, లింగయ్య, డీలర్ వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రామ్ జయంతి

విశాలాంధ్ర-నరసరావుపేట: అణగారిన వర్గాల ఆశాజ్యోతి మాజీ ఉప ప్రధాని బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలను నరసరావుపేట పట్టణంలో పలువురు రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని జగజీవన్ రామ్ విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవింద్ బాబులు బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

కలెక్టర్ కార్యాలయంలో: పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతోటి మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

ఎస్పీ కార్యాలయంలో: పల్నాడు జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ బిందు మాధవ్ మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

రెంటచింతల: మండల టీడీపీ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత దండే శివయ్య, మండల టీడీపీ అధ్యక్షుడు చపారపు అబ్బిరెడ్డి, సుమంత్ రెడ్డి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మామిడి రవిలతో కలిసి జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన సేవలను స్మరించుకున్నారు. మూలి రాజారెడ్డి, రామకృష్ణ, అప్పయ్య, మరియదాస్, కె.రంగనాయకులు, ముక్తేశ్వర రావు, గుర్రం మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పిడుగురాళ్ల: పట్టణంలోని వైయస్సార్సీపీ కార్యాలయంలో బాబు జగజ్జీవన్‌రామ్ 117వ జయంతోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మొట్టమొదటి దళిత ఉప ప్రధాని, కుల రహిత సమాజం కోసం పాటుపడిన, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ అని మున్సిపల్ వైస్ చైర్మన్ ముక్కంటి అన్నారు. అధికార ప్రతినిధి దాదినబోయిన ఏడుకొండలు, మంద సుదీర్ సుందర్ రావు, శారద, జాషువా, స్వామి, యోహాన్ రత్నబాబు, దళిత నాయకులు పాల్గొన్నారు.

పెదకూరపాడు: పెదకూరపాడు ఎస్సీ కాలనీలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా పెదకూరపాడు నియోజకవర్గం యువ నాయకుడు నంబూరు కళ్యాణ్ చక్రవర్తి జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. మండల ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య, మస్తాన్ షరీఫ్, నేలపాటి యెహోవాను, అప్పారావు, షేక్ ఆదాం, షఫీ తదితరులు పాల్గొన్నారు.

శావల్యాపురం: స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఎమ్మార్పీఎస్ వినుకొండ నియోజకవర్గ ఇన్చార్జి మల్లాపరపు రాజశేఖర్ అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు బాబూ జగ్జీవన్ రామ్ 117 జయంతిని పురస్కరించుకొని ఎంఆర్పీఎస్ ఆధ్వర్యంలో శావల్యాపురం సెంటర్లోని ఆయన విగ్రహానికి శుక్రవారం పూలమాలలు ఘనంగా నివాళులర్పించారు. ఎంఆర్పీఎస్ నాయకులు కందకూరి శ్యాంబాబు, నాగబాబు, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

వినుకొండ : స్థానిక వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కార్యాలయం నందు స్వాతంత్ర్య సమరయోధుడు, దళిత తొలి ఉపప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా అయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. రాజ్యసభ సభ్యులు ఆళ్ళ అయోధ్యరామిరెడ్డి, నరసరావుపేట పార్లమెంటు అభ్యర్థి అనీల్ కుమార్ యాదవ్, వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు వారితో పాటు నియోజకవర్గ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వినుకొండ : స్థానిక మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా గల డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన జీవి ఆంజనేయులు, తెలుగుదేశం పార్టీ వినుకొండ నియోజకవర్గం ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో శుక్రవారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో పాలకు చిన్నబాల గుర వయ్య, నూజెండ్ల మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కట్టంపూడి బర్న్న, మాజీ ఎంపీటీసీ మండల ప్రసాదు, చింతపల్లి పీటర్, మల్లవరపు వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

వినుకొండ : దేశంలో బహుజనవర్గాల సేవకే జీవితం అంకితం చేసిన మహానుభావుడు బాబూ జగ్జీవన్‌రామ్ అని తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు సతీమణి గోనుగుంట్ల లీలావతి అన్నారు. సామాజిక న్యాయం కోసం, వివక్షను అంతం చేయడం కోసం జగ్జీవన్ రామ్ చేసిన పోరాటాలే ఆయన్ని జనం గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయేలా చేశాయన్నారామె. శుక్రవారం వినుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు పల్లమీసాల దాసయ్య, జరపాల గోవింద నాయక్, మీసాల ప్రసాద్, ఆకుమల్ల ఖాసిం, ముంద్రు సుబ్బారావు, ఆళ్ల మన్నయ్య, లక్ష్మీపురం కొండలు, కడెం మరియబాబు, మక్కెన ఏడుకొండలు, మద్దుల వెంకటేశ్వర్ రెడ్డి, గంగినేని బాబు, తదితరులు పాల్గొన్నారు.

డప్పు కొట్టి దరువేసిన అంబటి

విశాలాంధ్ర-సత్తెనపల్లి : జగజ్జీవన్‌రావు జయంతి సందర్భంగా శుక్ర వారం జలవనరుల శాఖ మంత్రి, వైసీపీ అభ్యర్థి అంబటి రాంబాబు అమరావతి బస్ పాయింట్ వద్ద తప్పెట్లు కొడుతూ దరువు వేశారు. ముందుగా జగజ్జీవన్‌రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. అనంతరం అమరావతి బస్ పాయింట్ వద్ద డప్పు కళాకారు లతో కలసి డప్పు వాయిస్తూ లయబద్ధంగా చిందేశారు. కార్య కర్తలు, అభిమానులు ఉత్సాహంగా కేరింతలు కొట్టారు.

సిద్ధం సభ ప్రాంగణాన్ని పరిశీలించిన తలశిల రఘురాం

విశాలాంధ్ర-పిడుగురాళ్ల: ఈనెల 10వ తేదీన పిడుగురాళ్ల పట్టణంలో జరిగే "మేమంతా సిద్ధం సభ" ప్రాంగణాన్ని శుక్ర వారం వైయస్సార్సీపి రాష్ట్ర ప్రధాన కార్య దర్శి ఎమ్మెల్సీ తలశిల రఘురాం, కాసు మహేష్ రెడ్డి పరిశీలించారు. పిడుగురాళ్ల అయ్యప్ప స్వామి గుడి ఎదురుగా ఉన్న 10 ఎకరాల స్థలాన్ని పరిశీలించారు. వీరివెంట అల్లు పిచ్చి రెడ్డి, పవన్ రెడ్డి, సుబ్బారెడ్డి తదితర నాయకులు ఉన్నారు.

జాషువా కళా ప్రాంగణంలో ఉగాది ఉత్సవాలు

విశాలాంధ్ర-వినుకొండ : రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ వినుకొండ ప్రాంతంలో ప్రముఖ సాంస్కృతిక సంస్థ కళాసాగరిల సంయుక్త ఆధ్వర్యంలో 7 వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల నుండి స్థానిక జాషువా కళా ప్రాంగణంలో ఉగాది ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ అధ్య క్షులు చిరుమామిళ్ల కోటేశ్వరరావు, కళాసాగరి అధ్యక్షులు కూచి రామాంజనేయులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినుకొండ ప్రాంతంలో వివిధ రంగాలలో విశిష్ట సేవలందిస్తున్న 9 మంది ప్రముఖులకు ఉగాది పురస్కారాలు ప్రధానం చేస్తున్నారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా వినుకొండ మున్సిపల్ కమీషనర్ శ్రీమతి తోట కృష్ణవేణి, గౌరవ అతిథిగా వినుకొండ అర్బన్ సర్కిల్ ఇనస్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ ఎస్. సాంబశివ రావు, ప్రత్యేక అతిథిగా రోటరీ జిల్లా 3150 అసిస్టెంట్ గవర్నర్ ఆలా శ్రీనివాసరావు విచ్చేయుచున్నారు.

నూతన అధ్యక్షులుగా సుంకర శ్రీనివాసరావు ఎంపిక

విశాలాంధ్ర-వినుకొండ : స్థానిక కూరగాయల మార్కెట్ వర్తక సంఘం నూతన అధ్యక్షులుగా సుంకర శ్రీనివాసరావు ఏకగ్రీవంగా 500 మంది సభ్యుల సమక్షంలో ఎన్నుకున్నారు. శుక్రవారం ఎన్ఎస్పీ కాలనీ నందు గల మార్కెట్ ఆవరణలో నూతన కమిటీని దుశ్శాలతో పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన కేకును సుంకర శ్రీనివాసరావు కట్ చేసి అభిమానులకు పంచిపెట్టి, అన్నదానం నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ తుమ్మలగూడ నన్నేసా, సెక్రటరీ ఉప్పు కృష్ణ, జాయింట్ సెక్రెటరీ దేవిశెట్టి తిరుపతిరావు, వాటర్ సీతారామయ్య, కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుంకర నాగేశ్వరరావు, కటారి వెంకట నారాయణ, సుంకర మల్లయ్య, అడపాల రాములు, షేక్ అహ్మద్ వలి, సింగంశెట్టి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలోకి చేరికలు

విశాలాంధ్ర-శావల్యాపురం : మండలంలోని పొట్లూరులో వైసీపీకి చెందిన 25 కుటుంబాల వారు టీడీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సమక్షంలో శుక్రవారం టీడీపీలోకి చేరారు. వినుకొండలోని జీవీ నివాసంలో పార్టీలో చేరిన వారికి మాజీ ఎమ్మెల్యేలు జీవీ ఆంజనేయులు, మక్కెన మల్లికార్జునరావులు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గుంటూరు సాంబశివరావు, టీడీపీ సీనియర్ నాయకులు గడిపూడి వెంకట్రాయుడు, పూర్ణచంద్రరావు, పాల్గొన్నారు.

నేడు ప్రజగళం కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పెదకూరపాడు: ఈనెల 6వ తేదీన పెదకూరపాడు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ, బిజెపి, జనసేన కూటమి ప్రజాగళం జయప్రదం చేయాలని పెదకూరపాడు నియోజకవర్గ కూటమి అభ్యర్థి భాష ప్రవీణ్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరు సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా నియోజకవర్గ పరిధిలోని క్రోసూరులో జరిగే ప్రజాగళం కార్యక్రమాన్ని, బహిరంగ సభ, రోడ్ షో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన తెలిపారు. జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

తోట లక్ష్మీనారాయణను పరామర్శించిన మంత్రి

విశాలాంధ్ర-సత్తెనపల్లి : ధూళిపాళ్ల కోపరేటివ్ సొసైటీ మాజీ చైర్మన్ తోట లక్ష్మీనారాయణ ఇటీవల ప్రమాదానికి గురయ్యారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు పట్టణంలోని నాగార్జున నగర్‌లో నివాసం ఉంటున్న లక్ష్మీనారాయణను శుక్రవారం పరామర్శించారు. ప్రమాదం జరిగిన సంఘటనను ఆరా తీశారు. త్వరగా కోలుకోవాలని అంబటి ఆకాంక్షించారు. మంత్రితో పాటు పట్టణ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ నాయకులు పక్కాల సూరిబాబు, సహారా మౌలాలి, వైసీపీ అనుబంధ సంఘాల బాధ్యులు తదితరులు ఉన్నారు.

పూడ్చిన చిన్నారి మృతదేహానికి పోస్టుమార్టం

విశాలాంధ్ర- కారంపూడి: మండలంలోని పేటసన్నెగండ్ల గ్రామానికి చెందిన 19 నెలల చిన్నారి మృతదేహాన్ని తవ్వి పోస్టుమార్టం చేసిన ఘటన శుక్రవారం చోటుచేసుకున్నది. చిన్నారి తల్లి యిచ్చిన ఫిర్యాదుతో పోస్టుమార్టం నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. చిన్నారి మృతికి భార్యభర్తల మధ్య ఘర్షణ కారణమని స్థానికులు తెలిపారు. మార్చి 31వ తేదిన తెల్లవారుజామున చిన్నారి అక్షయ ముక్కు, నోటి నుండి రక్తం వచ్చి మృతి చెందడాన్ని తల్లి శ్రావణి గమనించింది. స్థానిక ప్రవేటు వైద్యశాలకు తీసుకువెళ్లగా మృతిచెందినదని వైద్యులు తెలపగా చిన్నారికి అంత్యక్రియలు నిర్వహించారు. తల్లి శ్రావణికి భర్తపై అనుమానంతో ఈనెల 3వ తేదిన స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. తల్లి యిచ్చిన ఫిర్యాదుతో పోలీసులు చిన్నారి మృతదేహాన్ని తహశీల్దార్ జయవర్ధన్ సమక్షంలో బయటకు తీసి గుంటూరు నుండి వచ్చిన వైద్య బృందం పోస్టుమార్టం నిర్వహించారు. పోస్టుమార్టం నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

కరెంట్ షాక్‌తో విలేకరి మృతి

విశాలాంధ్ర-ఫిరంగిపురం : ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో షేక్ హుస్సేన్(26) శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలోని జెండా చెట్టు వద్ద తన బంధువుల ఇంటిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం హుస్సేన్ ఫిరంగిపురం మండలంలో కొంతకాలం ఎంఐ న్యూస్ రిపోర్టర్‌గా పనిచేశాడు. ఇటీవల కొన్ని కారణాల వలన విలేకరిగా మానేశాడు. 4వ తేదిన ఫిరంగిపురం మండలంలో తన బంధువుల ఇంటికి వచ్చాడు. ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ కొట్టి మృతి చెందినట్లు బంధువులు తెలిపిన వివరాలను సేకరించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై వీరనారాయణ చెప్పారు.

రైలు కింద పడి వ్యక్తి మృతి

విశాలాంధ్ర-ఫిరంగిపురం : రైలు కింద పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలోని తాళ్ళూరు రైల్వే గేటు సమీపంలో 20/ 24-26 మైలు రాయి వద్ద ఈ ప్రమాదం జరిగినట్లు రైల్వే ఎస్సై టి.సుబ్బారావు శుక్రవారం తెలిపారు. ఫిరంగిపురం విజ్ఞాన పురానికి చెందిన కనపర్తి నాగేశ్వరరావు(45) శుక్రవారం తెల్లవారుజామున బహిర్భూమికి వెళ్ళి ప్రమాదవశాత్తు రైలు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడని ఎస్సై చెప్పారు.